**310 వ అధ్యాయం**

## ٣١٠ ـ بَابُ كَرَاهِيَةِ الْخُصُومَةِ فِي الْمَسْجِدِ وَرَفْعِ الصَّوْتِ فِيهِ وَنَشْدِ الضَّالَّةِ وَالْبَيْعِ وَالشِّرَاءِ وَالإِجَارَةِ وَنَحْوِهَا مِنَ الْمُعَامَلاَتِ

## మస్జిద్‌లో పోట్లాడటం, బిగ్గరగా అరవటం, పోయిన వస్తువుల గురించి ప్రకటనలు చేయటం, కొనుగోలు, అమ్మకాలు, బాడుగలు, కూలీల వ్యవహారాలు చేయటం తగదు

١٦٩٨ ـ عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: «مَنْ سَمِعَ رَجُلاً يَنْشُدُ ضَالَّةً فِي الْمَسْجِدِ فَلْيَقُلْ: لَا رَدَّهَا اللهُ عَلَيْكَ؛ فَإِنَّ الْمَسَاجِدَ لَمْ تُبْنَ لِهَذَا» رَوَاهُ مُسْلِم.

1698. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: ఒక వ్యక్తి మస్జిద్‌లో పోయిన వస్తువుల్ని గురించి ప్రకటన చేస్తుండగా విన్న వారు, "దేవుడు నీకు ఆ వస్తువు తిరిగి ఇవ్వ కుండుగాక!" అని అనాలి. ఎందుకంటే మస్జిద్‌లు ఆ పని కోసం నిర్మించబడ లేదు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)*

١٦٩٩ ـ وَعَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إِذَا رَأَيْتُمْ مَنْ يَبِيعُ أَوْ يَبْتَاعُ فِي الْمَسْجِدِ، فَقُولُوا: لَا أَرْبَحَ اللهُ تِجَارَتَكَ؛ وَإِذَا رَأَيْتُمْ مَنْ يَنْشُدُ ضَالَّةً فَقُولُوا: لَا رَدَّهَا اللهُ عَلَيْكَ». رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

1699. హజ్రత్ అబూహురైరా (రజి) గారే చేసిన వేరొక కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మస్జిద్‌లో అమ్ముతూ లేక కొంటూ ఉండగా ఎవరినయినా చూస్తే మీరు, "దేవుడు నీ వ్యాపారంలో వృద్ధిని ప్రసాదించకుండుగాక!" అని అనండి. అలాగే పోయిన వస్తువుల్ని గురించి

ప్రకటిస్తున్న వ్యక్తిని చూస్తే, "దేవుడు నీకు ఆ వస్తువు తిరిగి ఇవ్వకుండు గాక!" అని అనండి. (తిర్మిజీ దీనిని వెలికితీసి 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు)

(సుననె తిర్మిజీలోని వాణిజ్య అధ్యాయం)

١٧٠٠ - وَعَنْ بُرَيْدَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً نَشَدَ فِي المَسْجِدِ، فَقَالَ: مَنْ دَعَا إلى الجَمَلِ الأَحْمَرِ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «لا وَجَدْتَ؛ إنَّما بُنِيَتِ المَسَاجِدُ لِمَا بُنِيَتْ لَهُ» رواه مسلم.

1700. హజ్రత్ బురైదా (రజి) కథనం ప్రకారం ఒక వ్యక్తి మస్జిద్‌లో ప్రకటన చేస్తూ, "నాకు నా ఎర్ర ఒంటె జాడ తెలపగల వారెవరయినా ఉన్నారా?" అని అన్నాడు. ఆ మాట విని దైవప్రవక్త (సల్లం) "అది నీకు దొరకకుండుగాక! నిశ్చయంగా మస్జిద్‌లు దేని కోసం నిర్మించబడ్డాయో దానికోసమే నిర్మించ బడ్డాయి" అని అన్నారు. (ముస్లిం)

(సహీహ్ ముస్లింలోని మసాజిద్ ప్రకరణం)

١٧٠١ - وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ، عَنْ أَبِيهِ، عَنْ جَدِّهِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ ﷺ نَهَى عَنِ الشِّرَاءِ وَالْبَيْعِ فِي المَسْجِدِ، وَأَنْ تُنْشَدَ فِيهِ ضَالَّةٌ، أَوْ يُنْشَدَ فِيهِ شِعْرٌ. رَوَاهُ أَبُو دَاوِدَ، والتِّرمِذِي وقال: حَدِيثٌ حَسَنٌ.

1701. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి ఆయన తన తాత నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో కొనుగోలు, అమ్మ కాలు జరుపటాన్ని, అక్కడ పోయిన వస్తువుల గురించి ప్రకటించటాన్ని, కవితలు చదువటాన్ని వారించారు. (అబూదావూద్, తిర్మిజీ-హసన్ హదీసు)

(సుననె అబూదావూద్‌లోని సలాత్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని సలాత్ అధ్యాయాలు)

## ముఖ్యాంశాలు

1) మస్జిదుల్లో ఏ విధమైన గోల జరగకుండా పైన పేర్కొనబడిన పనులు చేసినప్పుడు పై హదీసుల్లోని వారింపు కేవలం అవాంఛనీయ దృష్టితో చేసిన వారింపు క్రిందికి వస్తుంది.

ఒకవేళ వాటి మూలంగా మస్జిదుల్లో గోల జరిగితే మాత్రం ఆ వారింపు నిషిద్ధం కోవలోకి వస్తుంది.

2) మస్జిదుల్లో ప్రేమ కవితలు లేక అలాంటివేవయినా అనుచిత గేయాలు చదవటం నిషిద్ధం. పోతే దేవుని ఏకత్వాన్ని ప్రబోధించే, దైవప్రవక్త (స) పట్ల విధేయతను ప్రోత్సహించే సంస్కారవంతమైన కవితలు చదవటంలో మాత్రం ఎలాంటి తప్పులేదు.

3) ముస్లింల సామూహిక సమస్యలు, విషయాల గురించి మస్జిదుల్లో చర్చించుకోవచ్చు. ఎందుకంటే ఈ చర్చలు ముస్లిం సమాజ సామూహిక ప్రయోజనం, సాఫల్యం కోసం ఉద్దేశించబడినవేగాని, ఏ ఒక్కరి స్వార్థంతోనో ముడిపడినవి కావు.

4) మస్జిదుల్లో ఖవ్వాలీ పోగ్రాములు పెట్టటం నిషిద్ధం (కొంతమంది అవివేకులు ఖవ్వాలీ పోగ్రాములను పుణ్యప్రదమైన కార్యాలుగా భావిస్తున్నారు. ఇది చాలా పెద్దపాపం).

ఎందుకంటే ఇందులో డోలు, సన్నాయి వంటి ఎన్నో సంగీత సాధనాలను ఉపయోగించటం జరుగుతుంది. రెండో విషయం ఏమిటంటే ఖవ్వాలీల్లో అతిశయోక్తి ఉంటుంది. ఇంకో విషయం ఏమిటంటే ఖావ్వాలీలు మనిషి యొక్క ఆచరణాసక్తిని నిద్రపుచ్చి అతణ్ణి ఆచరణకు దూరం చేస్తాయి. ఖవ్వాలీ పోగ్రాముల్లో ఇంకా ఇటువంటి నష్టాలెన్నో ఉన్నాయి.

1702. హజ్రత్ సాయిబ్ బిన్ యజీద్ సహాబీ (రజి) కథనం: నేను మస్జిద్‌లో ఉండగా ఎవరో నన్ను చిన్న రాయితో కొట్టారు. చూస్తే ఆ రాయి కొట్టింది ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి). ఆయన నన్ను 'వెళ్ళి ఆ ఇద్దరిని నా దగ్గరికి పట్టుకొని రా' అని ఆదేశించారు. నేను వాళ్ళిద్దరిని ఆయన వద్దకు తీసుకు వెళ్ళాను. ఆయన వారిని "మీరు ఎక్కడి వారు?" అని అడిగారు. "తాయెఫ్ వాసులం" అని చెప్పారు వారు. అది విని ఆయన, "మీరు గనక ఈ నగరం వాళ్ళైనట్లయితే నేను మిమ్మల్ని తప్పకుండా శిక్షించి

١٧٠٢ - وَعَنِ السَّائِبِ بْنِ يَزِيدَ الصَّحَابِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنْتُ فِي الْمَسْجِدِ فَحَصَبَنِي رَجُلٌ، فَنَظَرْتُ فَإِذَا عُمَرُ بْنُ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ: اذْهَبْ فَأْتِنِي بِهٰذَيْنِ، فَجِئْتُهُ بِهِمَا، فَقَالَ: مِنْ أَيْنَ أَنْتُمَا؟ فَقَالَا: مِنْ أَهْلِ الطَّائِفِ، فَقَالَ: لَوْ كُنْتُمَا مِنْ أَهْلِ الْبَلَدِ، لَأَوْجَعْتُكُمَا، تَرْفَعَانِ أَصْوَاتَكُمَا فِي مَسْجِدِ رَسُولِ اللهِ ﷺ! رَوَاهُ الْبُخَارِيُّ.

ఉండే వాణ్ణి. మీరు దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లో బిగ్గరగా మాట్లాడతారా?"అని గద్దించారు. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని సలాత్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) మస్జిద్‌లో బిగ్గరగా మాట్లాడటం మస్జిద్ గౌరవానికి విరుద్ధం. ఈ నేరానికి పాల్పడే వారికి శిక్షకూడా విధించవచ్చు. ఉమర్ (రజి) విధానం ద్వారా మనకు ఈ విషయం బోధపడుతోంది.

2) శక్తి ఉంటే పాపం చేస్తున్నవారిని తప్పకుండా ఆపాలి.